02ATP27_02ATP27.qxd 11-10-2024 PM 10:52 Page 1



## అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వద్దు - సిఐ

డి.హీరేహాళ్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:



రికార్డులను పరిశీలిస్తున్న సీఐ వెంకటరమణ

దసరా పండుగ సందర్భంగా గ్రామా ల్లో ఎలాంటి అసాం ఘిక కార్యకలాపాలకు తావివ్వరా దని రాయదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తెలిపారు. శుక్రవా రం సీఐ డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి కేసుల పురోగతిని పరిశీలించడం జరిగింది. సీఐ, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డికి పాలనాపరమైన సూచనలు చేస్తూ దసరా పండుగ సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించాలని ఆయన ఆదేశించారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో సిబ్బంది నిఘా ఉంచి గ్రామాలలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించేలా సూచనలిస్తూ సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎస్సైకు ఆయన సూచించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకొచ్చి అందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తగిన చర్యలు చేపట్టి గ్రామాలలో సిసి కెమరాలు ఏర్పాటు చేసే విధంగా గ్రామ పెద్దలతో మాట్లాడి తగిన చొరవ తీసుకోవాలని సిఐ ఎస్సైకు సూచించారు.

## కణేకల్లులో కిటకిటలాడుతున్న సంత



ప్రజలతో కిటకిటలాడుతున్న సంత ప్రాంతం

కణేకల్లు, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

కణేకల్లు పట్టణం నందు దసరా పండుగ సందర్భంగా టెంకాయలు, పువ్వులు, కిరాణా సరుకుల కోసం ప్రజలు కిటకిటలాడారు. దీనితో గంటసేపు ట్రాఫిక్ పూర్తిగా అంతరాయం ఏర్పడింది. వ్యాపార పరంగా చూసుకుంటే పెద్ద పెద్ద షాపులు ఖాళీగా ఉన్న చిల్లర వ్యాపారాలకు మాత్రం నిండుగా వ్యాపారాలు చేసుకున్నారు. శుక్రవారం గత ఏడాది చూసుకుంటే ఏడాది వ్యాపారాలు చాలా తక్కువగా ఉన్నాయని వ్యాపారస్థులు తెలిపారు. వేళలో బాడుగలు కట్టి కరెంట్ బిల్లులు కట్టి గుమస్తాలను పెట్టుకుని మామూలు టైంలో వ్యాపారాలు లేకపోయినా పండగ ముందు రోజైన వ్యాపారాలు ఉంటాయని ఆశతో ఎదురుచూస్తున్న వ్యాపారస్థులకు నిరాశ మిగిలింది. వ్యాపారాలు లేక ఇప్పటికే దుకాణాలు ఎత్తివేశారు. ఇది ఇలాగే కొనసాగితే మరి ఐదు దుకాణాలు తీసివేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఏంది ఏమైనా కిరాణా షాపులకు, టెంకాయలు, పువ్వులు, సరుకులకు మాత్రం ప్రజలు కిటకిటలాడారు.

## వారాహి మాతగా దర్శనమిచ్చిన సుంకులమ్మ దేవి

కణేకల్లు, అక్టోబర్ 11 ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాల్యం గ్రామం నందు ఉన్న సుంకులమ్మ దేవి దేవాలయంలో దసరా నవరాత్రుల్లో భాగంగా చివరి రోజైన తొమ్మిదవ రోజు సుంకులమ్మ దేవి వారాహిమాతగా ప్రజలకు దర్శనమించారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన వారాహిదేవి అవతారంతో దర్శనం ఇవ్వడం వలన వందలాది మంది అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయాన్నే గంగపూజ, అమృతాబిషేకం, ఆకుపూజ తదితర పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల వినియోగించారు.

## మద్యం షాపు టెండర్లకు 50 దరఖాస్తులు

కంబదూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త



ఎక్సైజ్ సీఐ మహ్మద్ రఫీ

మద్యం షాపుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ మహ్మద్ రఫీ శుక్రవారం మీడియాకు తెలిపారు. కంబదూరు ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలోని 4 మద్యం దుకాణాలకు గాను టెండర్లలో భాగంగా 50 దరఖాస్తులు వచ్చినట్లు ఈ మేరకు మీడియాకు వెల్లడించారు. ఈ నెల 14వ తేదిన లాటరీ పద్ధతిలో టెండర్లు డ్రా తీస్తామన్నారు. 16వ తేదిన కొత్త మద్యం దుకాణాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. కంబదూరు-17, కుందుర్పి-14, ఎనుమలదొడ్డి-8, శెట్టూరు-11 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ తెలియజేశారు.

## గర్భవతులకు భోజన వసతి కల్పించిన టిడిపి నాయకులు



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

గుత్తిలోని ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం గుమ్మ నూరు సోదరుల ఆధ్వర్యంలో గర్భవతులకు భోజనవసతిని కల్పించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతల్లి శారద, సోదరునిభార్య త్రివేణిల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని బసినేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రామాంజి గర్భవతులకు భోజన వసతి కల్పించారు. ఇందులో భాగంగా టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, పట్టణ సిఐవెంకటేశ్వర్లు చేతుల మీదుగా గర్భవతలకు భోజనం అందచేశారు. ఈకార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోహిని అలంకారంలో వెంకటరమణస్వామి



హిందూపురం టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీపేట వెంకటరమణస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారు శుక్రవారం మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలతో పాటు మహామంగళ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## మహాచండి అలంకారంలో దుర్గాదేవి

లేపాక్షి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



లేపాక్షి దుర్గా, వీరభద్ర ఆలయంలో దుర్గాదేవి దుర్గాష్టమి సందర్భంగా మహాచండి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వీరభద్ర ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో ఆలయంలో ఆయుధాల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారి అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్రస్వాములను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆంధ్ర, కర్ణాటకకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు టిడిపి కన్వీనర్ జయప్ప అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, వ్యక్తిగత సహాయకులు బాలాజీ, టిడిపి మండల కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, సిరివారం కిష్టప్ప, రామాంజనమ్మ, ఎంపిటిసి లలితమ్మ, అరుణ,. షెక్షావలి, సిటీ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులకు బహుమతులు అందచేసిన రామానందన్



కార్యక్రమంలో పాల్గొన్న విలేకరులు

లేపాక్షి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

లేపాక్షి దుర్గా, వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ విలేకరులకు శుక్రవారం బహుమతులు అందచేశారు. ఇందులో భాగంగా లేపాక్షి, హిందూపురం, చిలమత్తూరు మండలాల్లోని విలేకరులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందచేస్తానన్నారు. ఇందులో భాగంగా జర్నలిస్టులకు ప్రమాద బీమా కూడా అందచేయడం జరిగిందన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లేపాక్షి వీరభద్రాలయంతో పాటు చోళసముద్రం చౌడేశ్వరిదేవాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా రెండు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ఆయుధపూజ

గుత్తి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



ఆయుధపూజ నిర్వహించిన దృశ్యం

విజయదశమి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుత్తి, గుత్తిఆర్ఎస్‌లో శుక్రవారం ఆయుధపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వన్నూర్‌బీ వాహనాలకు ఆయుధపూజ గావించారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రైల్వే డీజిల్‌షెట్‌లో సీనియర్ డిఎంఇ ప్రమోద్ ఆధ్వర్యంలో బాక్స్ అండ్ డిపో షెడ్డులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్టీసి డిపోలో ఆయుధపూజ చేశారు. పండుగను పురస్కరించుకుని పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

## బాదం అలంకరణలో సాయినాథుడు



గుత్తి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో శ్రీసాయినాథున్ని బాదంతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం అభిషేకాలు, అర్చనలు, వ్రతం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని కంచికామాక్షిదేవిగా అలంకరించారు. అలాగే గౌతమేశ్వరాలయంలో, గుత్తి ఆర్ఎస్ అమ్మవారిశాల, సేవాఘడ్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మద్యం షాపుల టెండర్లకు 219 అప్లికేషన్లు స్వీకరణ..

ధర్మవరం రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 20 మద్యం దుకాణాలు ప్రభుత్వం కేటాయించిందని అందులో ధర్మవరం అర్బన్ పరిధిలో-10, రూరల్ పరిధిలో-2, బత్తలపల్లి-3, తాడిమర్రి-1, ముదిగుబ్బ-4, మద్యం దుకాణాలు కేటాయించిందన్నారు. ఈ నెల 9 వరకు మద్యం టెండర్లకు చివరి గడువు కేటాయించగా అప్పటి వరకు 175 అప్లికేషన్లు వచ్చాయని అధికారికంగా 11వ తేదీ వరకు మరో రెండు రోజులు గడువు పొడిగించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 219 అప్లికేషన్ టెండర్లు వచ్చాయని ఎక్సైజ్ సిఐ చంద్రమణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదిన టెండర్లను లాటరీ పద్దతిలో పుట్టపర్తిలోని శ్రీసాయి ఆరామంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ తీస్తారని ఎవరికి లాటరీలో పేరు వచ్చిందో వారికి మద్యం దుకాణం దక్కుతుందని టెండరు దక్కిన వారికి రెండేళ్ల కాల పరిమితికి సంబంధించి లైసెన్సు ఫీజు రూ.65 లక్షలు ఆరు విడతలుగా చెల్లించాల్సి ఉంటుందని ఎక్సైజ్ సిఐ చంద్రమణి తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ



ఆయుధ పూజల్లో పాల్గొన్న జిల్లా ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి (కల్చరల్), అక్టోబర్ 11, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయం నందు దసర ఆయుధ పూజ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయుధగారం, మోటారు ట్రాన్స్ ఫోర్టు విభాగాల్లో దుర్గామాత చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి జిల్లా ఎస్‌పి వి.రత్న చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్‌పి మాట్లాడు తూ, దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖశాంతులతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసులకు తమ విధులలో సేవల్లో విజయాలు చేకూరాలనా న్నరు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు పుట్టపర్తి డిఎస్‌పి విజయ్‌కుమార్ దంపతులు, ఎఆర్‌డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, ఎస్‌బిసిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ఐ వలి, సిఐ సునీత, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్, ఎఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శెనగ పంట సాగుకు అక్టోబర్-నవంబర్ మాసాలు అనుకూలం

### - కృషి విజ్ఞన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు

శెనగపంట సాగుకు అక్టోబర్-15వ తేది నుండి నవంబర్-15వ తేది వరకూ వాతావరణం అనుకూలంగా ఉంటుందని, రైతులు శనగపంటను సాగు కోసం సన్నద్ధం కావాలని కృషి విజ్ఞనకేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శెనగ సాగుకు ఎన్‌బిఈజి-452,857 రకాలు, జెబి 11 రకానికి చెందిన విత్తనాలు అధిక దిగబడులు ఇస్తాయన్నారు. అయితే విత్తుకునే ముందు కిలోవిత్తనాలకు మూడు గ్రాముల కార్బెండజిమ్‌తో విత్తనశుద్ధి చేసుకుంటే చీడపీడల, తెగుళ్ల నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్తవేత్త శిరీష పాల్గొన్నారు.

## ఉరవకొండ ఎక్సైజ్ సర్కిల్‌లో 7 మద్యం దుకాణాలకు 255 దరఖాస్తులు

### - విడపనకల్లు మండలంలో రెండు షాపులకే 98 దరఖాస్తులు

ఉరవకొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 7 మద్యం దుకాణాలకు 255 దరఖాస్తులు దాఖలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం విధానంలో భాగంగా ఉరవకొండ మండలానికి 5, విడపనకల్లు మండలానికి 2 మద్యం దుకాణాలను కేటాయించిన విషయం తెలిసిందే. మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు 11వ తేదీ రాత్రి 7 గంటలకు ముగిసింది. విడపనకల్లు మండలంలోని విడపనకల్లు మద్యం దుకాణాకానికి అత్యధికంగా 51 దరఖాస్తులు, పాల్తూరు మద్యం దుకాణానికి 47 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఉరవకొండ మండలంలోని 5 దుకాణాలకు వరుసగా 28, 32, 30, 37, 30 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఈ సందర్భంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉరవకొండ సీఐ ఆర్.రవిచంద్ర 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిందన్నారు. ఈనెల 14న అనంతపురంలోని జేఎన్‌టీయూ ఎన్టీఆర్ స్టేడియంలో లాటరీ పద్దతి ద్వారా దుకాణాలను కేటాయించడం జరుగుతుందన్నారు. 15 వరకు ప్రభుత్వ మద్యం దుకాణాలు కొనసాగుతాయని 16 నుండి ప్రైవేటు మద్యం దుకాణాలు ఏర్పాటవుతాయని ఆయన వివరించారు.

## పందులను ఊళ్లోకి వదలకుండా ఊరిబయట పెంచుకోండి

### - పందుల యజమానులకు నోటీసులు అందించిన మేజర్ గ్రామ పంచాయతీ

ఉరవకొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పందుల యజమానులకు నోటీసులు అందిస్తున్న మేజర్ పంచాయతీ శానిటరీ మేస్త్రీలు

పందులను ఊళ్లోకి వదలకుండా ఊరి బయట పెంచుకోవాలని సూచిస్తూ మేజర్ గ్రామ పంచాయతీ పందుల యజమానులకు నోటీసులు జారీ చేసింది. పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ ఆదేశాల మేరకు శుక్రవారం పంచాయతీ శానిటరీ మేస్త్రీలు లేపాక్షి, మహేష్ పట్టణంలోని పందుల యజమానులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ పందులను ఊళ్లోకి వదలడంవల్ల అవి విచ్చలవిడిగా రోడ్లపైకి, వీధుల్లో సంచరిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. అంతే కాకుండా దోమల వ్యాప్తికి, సీజినల్ వ్యాధులు ప్రబలడానికి కారణమవుతున్నాయని అన్నారు. పందుల యజమానులు వెంటనే పందులను ఊరికి దూరంగా తరలించుకోవాలని ఆయన సూచించారు.

## 20 ఏళ్లుగా ఉన్న తాగునీటి సమస్య ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం

అగళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



బోరులో సంవృద్ధిగా నీరు పడిన దృశ్యం

మండలపరిధిలోని అల్లికెర గ్రామంలో నెలకొన్న సమస్యను ఎమ్మెల్యే ఎంఎస్.రాజు చొరవ తోపరిష్కారంఅవడంతో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. 20ఏళ్లుగా ఆ కాలనీ వాసులు నీటిసమస్యను ఎదుర్కొన్నారు. ఈ విషయమై 10 రోజుల క్రితం గ్రామస్తులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా బోరు తవ్వించి నీటి సమస్యనుపరిష్కరిస్తామని, ఇరువురు నాయకులు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోరును తవ్వించారు. నియోజకవర్గంలో నూరు బోర్లు వేయిస్తానని ఎమ్మెల్యే రాజు చెప్పగా ఇప్పటి వరకు 81 వ బోరు అల్లికెరలో తవ్వించారు. శుక్రవారం రోజు బోరును తవ్వించగా సంవృద్ధిగా నీరు పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి ఎమ్మెల్యేదొరకడం మా అదృష్టమని మహిళలు ఆనందం వ్యక్తంచేశారు. ఇరువురు ప్రజాప్రతినిధులు నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నారని గ్రామస్తులు హర్షంవ్యక్తం చేశారు. వీరి పనితీరుపై మెచ్చుకున్నారు. దీంతోపాటు ఇరువురి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, నాయకులు శివకుమార్, గురునాథ్, తిప్పేస్వామి, రామన్న, లింగరాజు, గంగాధర్, సంపత్, రాజ్‌గోపాల్, వీరేంద్ర, రఘు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహిసాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనం

తాడిమర్రి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కన్యకాపరమేశ్వరి దేవిని మహిసాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. విజయదశమి సందర్భంగా 9వ రోజు అమ్మవారికి విశేష అలంకరణను మునిమడుగు చంద్రకళావతి, ముంటిమడుగు మారుతి అమ్మవారిని మహిసాసుర మర్ధినిగా అలంకరింపజేసి భక్తుల నుంచి అభినందనలు అందుకున్నారు. 9 రోజులపాటు సరస్వతి దేవి అలంకారంతోపాటు ధనలక్ష్మి అలంకారం ఇలా 10 రోజులు అమ్మవారిని అలంకరింపజేశారు. భక్తుల విశ్వాసాన్ని అభిమానాన్ని చూరగొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి మహామంగళ హారతి, మహిసాసుర మర్ధిని అష్టోత్తర శతనామవలి, కన్యకా పరమేశ్వరి అష్టోత్తర శతనామవలి, మహా మంగళహారతి కార్యక్రమాలను పౌరోహితులు శ్రీకంత శాస్త్రి నిర్వహించారు. అలాగే ఆయుధాల పూజ కూడా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ స్టిక్కర్లు అతికించిన భక్తులు



అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద జై శ్రీరామ్ అనే స్టిక్కర్స్‌ను అతికిస్తున్న దృశ్యం

కంబదూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలో శుక్రవారం హిందూ సేవా సంఘంకమిటీ సభ్యులు హిందూ ఐక్యత పేరు ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు పలు వాహనాలకు శ్రీరాముని స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో జూల శ్రీధర్, మారుతి, గిరీష్, కిష్ట, నారాయణస్వామి, అనిల్, శాంతి, భీమ, రఘు పాల్గొన్నారు.

## ముగిసిన గంగమ్మదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



పూర్ణాహుతీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

మడకశిర అక్టోబర్ 11 ప్రభాతవార్త;

మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీమతి రాధమ్మ ఆంజినేయులు ఆధ్వర్యంలో గ ంగమ్మ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. శరన్నవరాత్రి ఉత్సవాలు 9రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారిని మహిషాసురవర్ధినిగా ప్రత్యేకంగా అలంకరించారు. బుధవార ం నుండి శుక్రవారం వరకు మూడు రోజులపాటు చండీ హోమంను వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చండీ హోమం పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేకంగా పూజలు జరిపించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గంగమ్మదేవి ఆలయాన్ని ప్రత్యేకంగా మామిడి ఆకుల పచ్చతోరణాలతో అరటి కొమ్మలతో విద్యుత్ దీప కాంతులతో ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవాలను పూజలను ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంఛార్జ్ నాగరాజు, నరసింహారెడ్డి, వెంకటాద్రి, రామకృష్ణప్ప, కిష్టప్ప మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో చోరీ



బీరువాలోని వస్తువులు కిందపడవేసిన దృశ్యం

గుంతకల్లు, అక్టోబర్ 11 ప్రభాతవార్త

పట్టణంలోని హనుమేష్‌నగర్‌లో నివాసం వుంటున్న కాకర్ల రంగనాయకులు ఇంటిలో చోరీ జరిగింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాకర్ల రంగనాయకులుకు ప్రమాదం జరిగి ఇంటిలో వుంటున్నాడు. గత నాలుగు రోజుల క్రితం వైద్యం కోసం అనంతపురంకు వెళ్లారు. వైద్యం అక్కడే రెండు రోజులు వుండాల్సి వచ్చింది. తిరిగి వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టి వుంది. ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువాతో పాటు ఇంటిలోని వస్తువులు చిందరవందరగా వుడడం గమనించారు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. బీరువాలో 5 తులాల బంగారం, 30 వేలు నగదు చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు. ఒన్‌టౌన్ సిఐ బి.మనోహర్‌తో పాటు డాగ్‌స్కాడ్ చోరీ జరిగిన ఇంటి వద్దకు చేరుకుని అనవాళ్లను పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

03ATP11_03ATP11.qxd 11-10-2024 PM 11:12 Page 1



## శ్రీభవానిదేవిగా దర్శనమిచ్చిన వాసవిమాత



భవాని
దేవి అలం
కారంలో కన్యకా
పరమేశ్వరిదేవి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త
పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారిశాలలో శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీభవానిదేవి అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీభవాని దేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవా రిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్, ఉపాధ్యక్షులు వంకదార చిన్నమద్దులేటి, కార్యదర్శి జయవరం అశ్వర్థరంగయ్య, సంయుక్త కార్యదర్శి భూమా సుబ్రమణ్యం, కోశాధికారి కుప్పం రత్నమయ్య, భక్తులు పాల్గొన్నారు.

## బళ్లారి మ్యూజియంకు చేరిన జర్మనీ దేశపు పురాతన వస్తువులు

బళ్లారి, అక్టోబర్11, ప్రభాతవార్త; నగరంలోని రాబర్ట్ బ్రూస్ ఫుట్ సంగనకల్ ప్రాచీన వస్తు సంగ్రహాలయంలో జర్మనీ దేశంలో లభ్యమైన సింహం ముఖంతో ఉన్న మానవుడు, మహిళ ఆకృతుల ప్రతి రూపాల వస్తువులు చేరాయి. జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా గురువారంనాడు మ్యూజియంను సందర్శించి వీటిని పరిశీలించారు. రాబర్ట్ బ్రూస్‌ఫుట్ మ్యూజియం దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ మైన మ్యూజియంగా పేరు ఉన్న దని, బళ్లారిలో ఈ మ్యూజియం ఉండడం సంతోషకరమని పేర్కొన్నారు. బళ్లారి తాలూకా సంగనకల్‌లో లభ్యమైన రాతియుగం నాటి పనిముట్లు, ఇతర వస్తువులు సంగనకల్ కొండలో లభ్యం కాగా, వాటిని జాగ్రత్తగా తెచ్చి ఈ మ్యూజి యంలో భద్రపరచడంతో పాటు సార్వజనికుల సందర్శనకు ఉంచినట్లు చెప్పారు. ఇప్పుడు కొత్తగా సింహం ముఖం కలిగిన లయన్ మ్యాన్, మహిళ (వీనస్) ఆకృతుల ప్రతి రూపాలు వచ్చి చేరడం విశేషమని, ముందు తరాల వారులు తెలుసుకునేందుకు వీలుగా ఈ మ్యూజియంలో వీటిని భద్రపరచడం అభినందనీయమని చెప్పారు. సుమారు 40 వేల సంవత్సరాల నాటివిగా లభ్యమైన కళాకృతులు ఇవి అని, జర్మనీ దేశంలో స్టాడెల్‌టిల్ అనే ప్రాంతంలో ఒక గుహలో లయన్ మ్యాన్ విగ్రహం లభించగా, వెస్టోనైస్ అనే ప్రాంతంలో మహిళ ఆకృతి గల వస్తువు లభ్యమైనట్లు తెలిపారు. భారతదేశంలోనే ప్రాచీన ఇతిహాసానికి సంబంధించి వస్తువులు సేకరించి ప్రదర్శనగా ఉంచిన ఏకైక వస్తు సంగ్రహాలయంగా ఖ్యాతి పొందిన బళ్లారిలోని రాబర్ట్ బ్రూస్ ఫుట్ మ్యూజియం మరింత ప్రాచుర్యం పొందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మ్యూజియం గురించి కర్ణాటక రాష్ట్రంతో పాటు దేశంలోని ప్రజలకు అంతర్జాతీయ పర్యాటకుల దృష్టికి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. స్కూళ్లు, కాలేజీలకు చెందిన విద్యార్థులకు ఈ మ్యూజియంను సందర్శించేలా ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంలో సీనియర్ పాత్రికేయుడు ఎం.అహిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బళ్లారిలోని రాబర్ట్ బ్రూస్ ఫుట్ మ్యూజియంకు చేరిన జర్మనీలో లభ్యమైన పురాతన మానవ ప్రతిరూపాల విగ్రహాలు చూపుతున్న జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

## మీరంతా నా గుండెలో ఉంటారు

### - బళ్లారి జైలులో సందర్శకుల జైలుకు వెళ్తూ హీరో దర్శన్ అభిమానుల సంజ్ఞ



జైలు బ్యారక్ నుంచి బెంగళూరు నుంచి తనను కలిసేందుకు వచ్చిన విజిటర్స్ గదిలోకి వెళ్తున్న అభిమానుల్ని చూసి మీరంతా నా గుండెల్లో ఉన్నారంటూ సైగ చేసి చూపుతున్న సినీ నటుడు దర్శన్

బళ్లారి, అక్టోబర్11, ప్రభాతవార్త; బళ్లారి సెంట్రల్ జైలులో సినీ నటుడు దర్శన్ జైలు వాసంలో ఉన్న విషయం విదితమే. గురువారంనాడు అతడిని చూసేందుకు కన్నడ చలనచిత్ర సంగీత దర్శకుడు హరికృష్ణ. కుటుంబ స్నేహితులు శైలజ, భార్య విజయలక్ష్మి, సోదరిలు బళ్లారి జైలు వద్దకు రాగా, వారిని సందర్శకుల గదికి జైలు అధికారులు చేర్చారు. అనంతరం జైలు బ్యారక్‌లో ఉన్న హీరో దర్శన్‌ను సందర్శకుల గదికి జైలు అధికారులు తీసుకొచ్చారు. ఈ సందర్భంలో జైలు బయట దర్శన్ కనిపిస్తారనే ఆశతో ఎదురుచూస్తున్న అభిమానులు డీ బాస్ జై అంటూ నినాదాలు చేసి తమ అభిమానం చాటుకోగా, అందుకు స్పందించిన ఆయన, మీరంతా నా గుండెల్లో ఉన్నారంటూ తన చేతితో గుండెను అదుముకుంటూ సంజ్ఞ చేయడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేయడం కనిపించింది. అనంతరం ఆయన తనకోసం వచ్చిన బెంగళూరు మిత్రులతో, కుటుంబ సభ్యులతో అరగంటసేపు మాట్లాడి, వారు తీసుకొచ్చిన బేకరీ పదార్థాలు, తిను బండారాలు, బట్టలు ఉన్న బ్యాగులను తన బ్యారక్‌కు తీసుకెళ్లారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆరోపణలను ఖండించిన కౌన్సిలర్ మల్లికార్జున



కౌన్సిలర్ మల్లికార్జున

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త
జె.సి కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేసిన వ్యాఖ్యలను టిడిపి కౌన్సిలర్ మల్లికార్జున ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ జె.సి కుటుంబం పోలీసుల రక్షణలో బ్రతుకుతోందని ఆరోపిం చడం సరికాదన్నారు. అప్పట్లో ఎస్‌సి రవీంద్రారెడ్డిని 5 సంవత్సరాలు ఊరులోకి రాకుండా అడ్డుకున్నావన్నారు. అప్పుడు జె.సి ప్రభాకర్‌రెడ్డి ఇంటి మీదకు వెళ్లావు అది ఆయన లేని సమయంలో అని ప్రశ్నించారు. నువ్వు ఎమ్మెల్యే అయ్యాక ఆ రోజు వాళ్లే మీకు ప్రైవేటు సైన్యంగా పనిచేశారు. ఇంటికి వాలంటీర్‌ను పిలిచి కొట్టిన మాట నిజం కాదా అన్నారు. పెద్దారెడ్డి నీవు అక్రమంగా ఇసుక తోలలేదా అని ప్రశ్నించారు. జె.సి కుటుంబంపై ఆరోపణలు చేస్తే సహించేదిలేదని ఆయన పేర్కొన్నారు.

## శ్రీకన్యకాపరమేశ్వరిని దర్శించుకున్న బాణా ఫ్యామిలీ



బాణా నాగేశ్వర్‌రెడ్డికి జ్ఞాపిక అందచేస్తున్న సురేంద్రనాథ్

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త
దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరిని మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్ వారికి మర్యాదపూర్వంగా స్వాగతం పలికి అమ్మవారిని దర్శనం చేయించారు. అనంతరం బాణా నాగేశ్వర్‌రెడ్డికి శాలువా కప్పి పూలమాల వేయించి ఆలయ జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు.

## రతన్ టాటాకు సంజీవరాయనకోట ఉపాధ్యాయుల శ్రద్ధాంజలి



రతన్ టాటా మృతి పట్ల చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి నివాళులు అర్పిస్తున్న కర్ణాటక రాష్ట్ర క్రియాశీల ఉపాధ్యాయుల వేదిక జిల్లా అధ్యక్షుడు రవి చేళ్లగుర్కి, పాఠశాల ఉపాధ్యాయులు

బళ్లారి, అక్టోబర్11, ప్రభాతవార్త; భారతదేశ పారిశ్రామిక దిగ్గజంగా పేరు పొందిన రతన్ టాటా అకాల మరణం పట్ల తాలూకాలోని సంజీవరాయనకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు. కర్ణాటక రాష్ట్ర క్రియాశీల ఉపాధ్యాయుల వేదిక జిల్లాధ్యక్షుడు రవి చేళ్లగుర్కి మాట్లాడుతూ ఆరు ఖండాలలో సుమారు వంద దేశాల్లో టాటాగ్రూపుల కంపెనీలు కార్యం నిర్వహిస్తున్నాయని, లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి ప్రజాదరణ పొందిన సంస్థగా టాటా గ్రూపుకు పేరున్నదని, టాటా గ్రూపు ట్రస్టు చైర్మన్‌గా ఉన్న రతన్‌టాటా కోట్ల ఆస్తుల్ని లెక్కజేయక, సాధారణ జీవితం గడిపిన మహావ్యక్తి అని, ఆయనకు భారతరత్న అవార్డులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.
రతన్‌టాటా మార్గదర్శకం, ఆయన కృషి ప్రతిఒక్కరికీ ఆదర్శం కావాలని, ఆటోమొబైల్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరుమోపిన టాటా గ్రూపు నుంచి బస్సులు, లారీలు, వివిధ మోడళ్ల కార్లు, ఇతర వాహనాలు, లగేజీ వాహనాలు దేశంలోని రవాణా రంగానికి వినియోగించారని, ఐటీ రంగంలోనూ విశిష్ట పేరు, ప్రఖ్యాతలు రతన్‌టాటా సంపాదించాడని తెలిపారు. కార్మికులతో కలిసిమెలిసి తిరిగేవారని, వారు పడే బాధ తనదిగా భావించి, వారందరినీ ఆపద సమయాల్లో ఆదుకున్నారని, కోవిడ్ సందర్భంలో దేశ ప్రజలకు ఎంతగానో కోవిడ్ కిట్లను ఉచితంగా సరఫరా చేసిన ఘనత ఆయనదని చెప్పారు. ఈ సందర్భంలో గ్రామ పంచాయతీ సభ్యులు కె.తిమ్మన్నగౌడ, జగలి నీలమ్మ, లైబ్రేరియన్ కె.సిద్ధప్ప, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మావతి, శ్రీదేవి, నింగమ్మ, ఆయాలు మహేశ్వరి, జ్ఞానేశ్వరి, కొల్లారమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ



వృద్ధులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ మద్దిలేటి కుటుంబసభ్యులు

యాడికి, అక్టోబర్ 11 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే ఆశ్రమానికి శుక్రవారం డాక్టర్ బాలమద్దిలేటి కుటుంబసభ్యులు నిత్యావసరసరుకులు పంపిణీ చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. భార్య దేశికా, కుమార్తెలు డాక్టర్ మాధురి, మానస, కుమారులు మధుసూదన్, మనోహర్‌లు ఆశ్రమానికి నెలకు సరిపోయే సరుకులు అందచేశారు. ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరిదేవిగా దర్శనమిచ్చిన పార్వతిదేవి




శ్రీరాజరాజేశ్వరిదేవిగా అమ్మవారిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త
దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా పట్టణ సమీపం లోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆల యంలో కొలువైన పార్వతి దేవి అమ్మవారు శుక్రవారం శ్రీరాజరా జేశ్వ రిదేవిగా భక్తులకు దర్శనమి చ్చారు. ఉదయం అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు అమ్మవారికి కుంకుమార్చనలు, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఆలయాల్లో జె.సి దంపతులు ప్రత్యేక పూజలు



శ్రీచౌడేశ్వరిదేవిని దర్శించుకుంటున్న జె.సి దంపతులు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, జె.సి ఉమారెడ్డి దంపతులు శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని అమ్మవారిశాల వద్ద వున్న పెద్దమ్మ దేవాలయం, గానుగవీధిలోని శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం, సుంకులమ్మపాలెంలోని సుంకులమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు వారికి ప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు.



**దసరా పండుగను పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అనంతపురంలోని కొత్తవూరు అమ్మవారి శాలలో మహిషాసుర మర్ధిని అలంకరణలో అమ్మవారు భక్తులను ఆకట్టుకుంది.**

## యాడికి పెద్దమ్మతల్లి ఆలయంలో చండీహోమం



హోమంలో పాల్గొన్న ఎంపిపి దంపతులు



చండికాదేవి అలంకారంలో అమ్మవారు

యాడికి, అక్టోబర్ 11 ప్రభాతవార్త
దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీపెద్ద మ్మతల్లి ఆలయం వద్ద శుక్రవారం అర్చకులు చండీహోమాన్ని నిర్వహిం చారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం లోని అమ్మవారి ఆలయాల్లో యాగశాల ప్రవేశము, మహాగణపతిపూజ, గంగపూజ, నవగ్రహ జపములు హోమం, దేవి అభిషేకం, రుద్రాభిషేకం, సుందరకాండ పారాయణము, సహస్ర కుంకుమార్చన, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
యాడికి పెద్దమ్మ ఆలయం వద్ద నిర్వహించిన చండీహోమంలో ఎంపిపి దంపతులు బొంబాయి ఉమా దేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ స్కీంలపై అవగాహన

### - అంతర్జాతీయ పోస్టల్ డేపై ర్యాలీ

యల్లనూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త
పోస్టాఫీసులో పలు స్కీంలపై యల్లనూరు పోస్టాఫీసులో సబ్ పోస్టుమాస్టర్ కిరణ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పోస్టల్ డే పై శుక్రవారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టుమాస్టర్ మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్‌మెంట్ పిఎల్‌ఐ, ఆర్‌పిఎల్‌ఐ మేళా, సుకన్య సమృద్ధి, సేవింగ్స్ అకౌంట్, రికవరీ డిపాజిట్, ఎంఐఎస్, తదితర స్కీంల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రమేష్‌రెడ్డి, బిపిఎంలు, పోస్టల్ సిబ్బంది కేశవ, అశోక్, యల్లయ్య, రవి, ఏజెంట్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## శేషవాహనంపై విహరించిన శ్రీవారు



శేషవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త
పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచింతల వేంకటరమణస్వామి శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మురళిస్వామి శ్రీదేవి, భూదేవి సమేత చింతలరాయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారు, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి శేషవాహనంపై పురవీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## సర్పంచుకు ఘన సన్మానం



కందికాపుల సర్పంచు శివరామయ్యను సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలో వున్న రామాలయంలో శుక్రవారం పుట్లూరు మండలం కందికాపుల గ్రామ పంచాయతీ సర్పంచు శివరామయ్యను ఘనంగా సన్మానించారు. భారత ప్రధాని నరేంద్రమోడి చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 2 గాంధీజయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన స్వచ్ఛత మహోత్సవం కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది సర్పంచులకు ఆహ్వానం అందింది. ఇందులో అనంతపురం జిల్లా పుట్లూరు మండలం కందికాపుల గ్రామ పంచాయతీ సర్పంచు శివరామయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు రామాలయంలో శాలువా కప్పి స్వామివారి చిత్రపటం అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కిషోర్‌స్వామి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజల మధ్యలో ఉండటం నా అదృష్టం

### - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

శెట్టూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజల మధ్యలో ఉండటం నా అదృష్టమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. శుక్రవారం శెట్టూరు మండల పరిధిలోని కనకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా లండన్‌లో ప్రఖ్యాతి గాంచినాక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం మ్యూజియంలో మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డును కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అందుకున్నందుకు లాయర్ శేషాద్రి, గ్రామస్తులు దుర్గామాత సన్నిధిలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్దే నా ప్రధాన అజెండాగా పని చేస్తా అని అన్నారు. పండ్ల తోటల పెంపకం కోసం 3500 ఎకరాల్లో సాగు చేసుకునేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందన్నారు. కావున ప్రతి రైతు సద్వి నియోగం చేసుకోవాలన్నారు.

**విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని, గ్రామస్తులు :** జమ్ముకశ్మీర్‌లో జరిగిన 36వ సబ్ జూనియర్ టెన్నికాయిట్ ఛాంపియన్ షిప్ 2024-25 పోటీల్లో కనకూరు గ్రామ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు పాల్గొని మెడల్స్ సాధించిన విద్యార్థు ల కు అందులో గోల్డ్‌మెడలిస్ట్ గోళ్ల మహీధర్, సిల్వర్ మెడలిస్ట్ హెచ్. దీక్షిత, స్పందన, జ్యోతిక, బ్రాంజ్‌మె డలిస్ట్ సుప్రి యలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రా మం నుంచి ఉన్నత స్థాయిలో ఇత ర ప్రాంతాల్లో ఉన్న వారు గ్రామ అభివృద్ధికి కొంత సాయం చేయాలని అది చాలా మంచి ఉద్దేశ్యమని అందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు వురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

## చేనేత కార్మికుడు బాలయ్య ఆత్మహత్యపై స్పందించిన చేనేత జౌళీశాఖ

### - కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి

అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

ధర్మవరం పట్టణంలోని రాంగనర్‌లో నివాసం ఉన్న ఉడుముల రంగ, తండ్రి బాలయ్య అను చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలకు సంబంధించి శుక్రవారం చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి స్పందించారు. మృతుని గృహాన్ని కుటుంబాన్ని సందర్శించి ఆ కుటుంబ సభ్యుల్ని పరామర్శించే సంఘటనకు గల కారణాలను విచారణ చేశారు. మృతి చెందిన చేనేత కార్మికుని ఆత్మహత్యకు గల కారణం గురించి వారి కుటుంబంలో వారికి అవసరమైన ప్రభుత్వ సహాయం గురించి విచారణ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరముల మేరకు మృతి చెందిన చేనేత కార్మికుడు రెండు సంవత్సరాల కిందట కొత్త ఇల్లు నిర్మాణమునకు, చేనేత వృత్తిపరమైన ఇతరమైన అవసరముల కొరకు అప్పులు చేసినారు.

దాదాపుగా ఆరు లక్షలు రూపాయలు వివిధ వ్యక్తుల దగ్గర అప్పులు చేసినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ ఆర్థిక భారం నుంచి ఉపశమనం కొరతకై తన యొక్క సొంత ఇల్లు కూడా గత సంవత్స రంలో విక్రయం చేసి కొంత అప్పులు తీర్చినారని, ఇంకనూ అప్పులు మిగిలి ఉండడం వలన మదన పడు చుండే వాడని దాని కారణంగా ఆత్మహత్య చేసు కున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి వారికి అవసరమైన సహాయం గురించి చేయవలసిందిగా కోరారు. బాధితుల విజ్ఞప్తిని పరిశీలించి, వారు తెలిపిన వివరములు ప్రకారం వారికి కావాల్సిన ఆర్థిక సహాయం మం జూరు కొరకు ప్రభుత్వముకు ప్రతిపాదనలు పం పుటకు చర్యలు తీసుకుంటా మ ని చేనేత జౌలిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ప్రస్తుతం దసరా సంస్కారములు, ఇతర అవసరముల కొరకు సహాయ సంచాలకుల వారు తమ సొంత డబ్బు నుంచి 3వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.



వివరాలను అడిగి తెలుసుకుంటున్న అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి

## ఫ్లెక్సీలు చించివేత సరికాదు

### - బాద్యులపై చర్యలు తీసుకోండి - ఫిర్యాదు చేసిన నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త

నగరంలో ఎన్నడూ లేని రీతిలో ఫ్లెక్సీలు చించివేయడం ఇదేం సంస్కృతి అని నగర మేయర్ మహమ్మద్‌వసీం ప్రశ్నించారు. నగరంలోని సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ వద్ద దసరా పండుగ సందర్భంగా నగర ప్రజలకు మేయర్ మహమ్మద్‌వసీం శుభాకాంక్షలు తెలియచేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే గురువారం రాత్రి కొందరు వీటిని చించివేయడంతో ఆయన ముందుగా ఎస్‌పి, డిఎస్‌పిని కలవడానికి ప్రయత్నం చేయగా వారు అందుబాటులో లేకపోవడంతో రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్‌ను శుక్రవారం కలిసి ఫిర్యాదు చేశారు. విచారణ జరిపించి ఫ్లెక్సీలు చించివేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మేయర్ విలేకరులతో మాట్లాడుతూ తాను మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత అన్ని మతాల పండుగలకు నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కుల సంఘాల నేతలు, వ్యాపారులతో పాటు ప్రైవేటు వ్యక్తులు ఆయా సందర్భాలను బట్టి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడం కొన్ని రోజుల తరువాత కార్పోరేషన్ అధికారులు వాటిని తొలగిం చేవారన్నారు. అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తమ ఫ్లెక్సీలు కక్ష్యపూరితంగా తొలగిస్తున్నారని ఇదేం పద్దని అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దాడులు దౌర్జన్యాలు కక్ష్యసాధింపులు ఎక్కువ య్యాయన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి నగరంలో ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కార్పోరేటర్లు సైఫు ల్లా బేగ్, నరసింహులు, కమల్ భూ షణ్, రహంతుల్లా, నాయకులు చింతకుంట మధు, ఖాజా, కుళ్లాయిస్వామి, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదు చేస్తున్న నగర మేయర్ మహమ్మద్‌వసీం

## ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డులు

అనంతపురం,

అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ విజయవం తంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. ఎదురులేని ప్రయాణంలో ఛానల్ ఉన్నతికి తమ వంతు కృషి చేస్తున్న ప్రతిభా వంతులైన నటీనటులు, కళా కారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, అందరినీ గౌరవిస్తూ అందించే సత్కారమే జీ తెలుగు కుటుంబం అవార్డులు, ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబ అవార్డులను అందుకుని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీ నటులను ప్రోత్స హిస్తుంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డులు వేడుక ఈ సంవ త్సరం మరింత వైభవంగా జరిగింది. జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రము ఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం మ ఒదటి భాగం అక్టోబర్ 12 సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో తప్పక చూడండి, అద్భుతమైన ప్రదర్శనలతో వినోదంగా సాగే ఈ కార్యక్రమంలో మీ అభిమాన నటులు ఏ అవార్డు గెలుచుకున్నారో తెలుసు కోవాలంటే జీ తెలుగు కుటుంబం అవార్డులు-2024 కార్యక్రమాన్ని మిస్ క ఆకుండా చూసేయండి.




జీ తెలుగు కుటుంబ అవార్డుల పోస్టర్

## సరసమైన ధరలతో రాష్ట్ర ప్రభుత్వం వంట నూనెల అమ్మకం

### - పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సిఎస్‌డిటి లక్ష్మిదేవి, సర్పంచు మీనగ లలితమ్మ

కూడేరు,

అక్టోబర్ 11 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెరిగిన వంట నూనెల ధరలు తగ్గించి శుక్రవారం నుంచి అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక కూడేరు టౌన్‌లో కూడేరు మండల తహశీల్దార్ కార్యాలయమునకు సంబంధించిన అధికారిని సిఎస్‌డిటి లక్ష్మిదేవి ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్క రిం చుకుని రైతు బజార్ల ద్వారా టమోటా ఉల్లిగడ్డలను తక్కువ ధరలకే వినియో గదారులకు అందించవలెనని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుచేతనే అన్ని దుకాణాల వద్ద వంట నూనె అమ్మకం అనే కార్యక్రమంపై పామ్ ఆయి ల్ 850 గ్రాములు ఉన్న ఆయిల్ 125 రూపాయల నుంచి 110 రూపా యలకు తగ్గించడం, అలాగే సన్‌ప్లవర్ ఆయిల్ 910 గ్రాముల ఉన్న ఆయిల్ 139 రూపాయలు కాగా 124 రూపాయలకు తగ్గించడం జరిగిందని సిఎస్ డిటి లక్ష్మిదేవి విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయ కులు జయప్రకాష్‌గౌడ్, బాట వెంకటేష్, బొమ్మయ్య, వెంకటేష్ యాదవ్, బోయ నారాయణస్వామి, సర్పంచు భర్త చిన్న ఈశ్వరయ్య, కూడేరు మండల డీలర్లు నాగభూషణం, చంద్ర, శివ, తదితరులు వినియోగదారులు పాల్గొన్నారు.



నూనె పాకెట్లను అందజేస్తున్న దృశ్యం

## వరుణుడి ప్రభావంతో నీట మునిగిన పంట పొలాలు

### లక్షల్లో పంట నష్టపోయినట్లు రైతుల ఆవేదన - లభోదిబో మంటున్న రైతన్నలు

### ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్న రైతులు



నీట మునిగిన చినిచెట్లు..



మిరప పంట చెట్లలో నిలిచిపోయిన వర్షపు నీరు



కల్వర్టు కుంగిపోవడతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

రాయదుర్గం రూరల్,

అక్టోబర్ 11 ప్రభాతవార్త:

గురువారం రాత్రి వరుణుడు విజృంబించడంతో మండలంలోని వాగులు, వంకలు పొంగి పోర్లడంతో పాటు రైతుల పొలాల్లో వేసుసుకున్న టమోటా, మొక్కజొన్న, మిర్చి తదితర పంటలు పూర్తిగా నీట మునిగిపోయ్యాయి. దీంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయామని లబోదిబో మంటున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి కురిసిన వర్షానికి మండలంలోని వడ్రన్నూరు గ్రా మ మధ్యలో ఉన్న కల్వర్టు కుంగిపోయి వాహనదారుల రాకపోకలు సాగిం చేందుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదే గ్రామ సమీపంలో ఉన్న పాత కల్వర్టులలో నీరు ఎక్కువగా ప్రవహించడంతో కల్వర్టు కృంగిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వడ్రహోన్నూరు గ్రామానికి చెందిన అనంతమ్మ, సావిత్రికి సంబంధించిన నాలుగు ఎకరాలలో వేసుకున్న చినిచెట్లు నీట మునిగిపోవడంతో చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో లక్షల రూపా యలు ఖర్చుపెట్టి కళ్ళముందే పంట నీట మునగడంతో అపార నష్టం వాటిల్లినట్లు వారు ఆవేదనకు గురయ్యారు. గత మూడు నెలల నుండి వర్షంలోనే చెట్లు మునిగినట్లు తెలిపారు. నీళ్ల నిలువ ఉండడంతో పిందెలు రాలి పోతున్నట్లు పేర్కొన్నారు. లక్షల రూపాయలు ఖర్చుచేసి వేసిన చీని కాయల పంట నష్టం వాటిలిందని తెలిపారు. అదే విధంగా ఏర్రిస్వామి అనే రైతుకు సంబంధించిన మొక్కజొన్న పంట నీటిలో తడిసి ముద్దయిందని, అదే గ్రామానికి చెందిన నిరంజన్‌గౌడ్, సోమశేఖర్లు వేసుకున్న టమోటా మొక్కజొన్న, మిరప పంట నీట మునిగి సోమశేఖర్ తోట వద్ద వేసుకున్న వడ్డు తెగిపోవడంతో నీరు ఉధృత ఎక్కువ రావడంతో కొట్టుకుపోయినట్లు తెలిపారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వేసిన పంట కళ్ళముందే నీటిలో మునిగిపోయిందని వారు తమ బాధను వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట కూడా నీట మునిగినట్లు తెలిపార. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో ఆపార నష్టం వాటిల్లిందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కెజిబివిలో టూప్-3 ఏపిఎంఎస్‌లో టైప్-4 పోస్టులకు నోటిఫికేషన్ - ఎంఈఓ జయనాయక్ వెల్లడి

పామిడి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

పామిడి కెజిబివిలో టైప్-3, ఏపిఎంఎస్‌లో టైప్-4 పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఎంఈఓ జయానాయక్ శుక్రవారం ప్రభాత వార్త ద్వారా తెలియజేశారు. కెజిబివిలో ప్రధాన వంట మనిషి-1, స్కావెంజర్-1, ఏపిఎంఎస్‌లో వంట మనిషి-1, అసిస్టెంట్ వంట మనిషి-2, చౌకీదార్-1 మొత్తం 6 పోస్టులకు ఆసక్తి కలిగిన వారు ఈనెల 15వ తేది లోపు ఎంఆర్‌సిలో దరఖాస్తులను సమర్పించానలి ఆయన వెల్లడించారు.

## ఎస్సీ, ఎస్టీలకు ఉచిత డిఎస్సీ శిక్షణ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త

శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అన్ని జిల్లాల షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారత అధికారులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ శాఖ సంచాలకులు జి.లావణ్య వేణి ఏపి రాష్ట్ర ప్రభుత్వం వారు సాంఘీక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా నిరుపేద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహికులకు ఉచిత డిఎస్సీ శిక్షణను రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ ప్రాతిపదికన ఇవ్వాడానికి అన్ని ఏర్పాట్లు చేసినదని, ఈ శిక్షణ కార్యక్రమంలో ఎం.పానెల్ అవ్వవలసినదిగా పేరు ప్రఖ్యాతలు గడించిన శిక్షణ సంస్థలకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఉచిత శిక్షణ పొందగోరినటువంటి విద్యార్థులు ఈ నెల 21లోపు జ్ఞానభూమి వెబ్ పోర్టల్‌లో జ్ఞానభూమి.ఎపి.జిఓవి.ఇన్ అత్యంత సరళమైన రీతిన దరఖాస్తు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమము, సాధికారత అధికారి కుష్బు కొఠారి కోరారు.

## పొదుపుతోనే ఉజ్వల భవిష్యత్తు

### - శింగనమల సబ్ పోస్ట్‌మాస్టర్ పవన్‌కుమార్‌రెడ్డి



ర్యాలీ చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సబ్ పోస్టుమాస్టర్ పవన్‌కుమార్‌రెడ్డి

శింగనమల, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ప్రజలందరూ తప్పకుండా పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని, పొదుపుతోనే ఉజ్వల భవిష్యత్తు అని శింగనమల సబ్ పోస్ట్‌మాస్టర్ ఎల్.పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జనంలోకి మనం కార్యక్రమంలో భాగంగా శింగనమల పోస్టాఫీస్ సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టిసి బస్టాండ్ వద్ద పోస్టాఫీస్‌లో ఉన్న భీమా పథకాల గురించి తెలిపారు. అందులో భాగంగా ఆర్థిక భద్రత కోసం పోస్టల్ లైఫ్ ఇన్సు రెన్స్‌ను ఎంచుకోవాలని, నమ్మకమైనటువంటి పోస్టల్ లైఫ్ ఇన్సు రెన్స్ జీవిత భీమాతో మీ ప్రియమైన వారు రక్షించబడుతారని, మీ వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా రూపొందించ బడిన సమగ్ర కవరేజీ నుంచి ప్రయోజనం పొందాలన్నారు. బలమైన జీవిత కవరేజీ కోసం పోస్టల్ లైఫ్ ఇన్సు రెన్స్‌ని ఎంచుకోవడం ద్వారా మీ భవిష్యత్తులో నమ్మకంగా పెట్టుబడిపెట్టండి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ సిబ్బంది వి.నాగరాజు, అబ్దుల్ నబి, బాలకృష్ణరెడ్డి, సత్యమూర్తి, దీపిక, వసంత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## మహిసాసుర మర్దినిగా దర్శనమిచ్చిన కొల్హాపూర్ మహాలక్ష్మి

అనంతపురం కల్చరల్,

అక్టోబర్ 11 ప్రభాతవార్త

స్థానిక హెచ్‌ఎల్‌సి కాలనీ కొల్హాపుర్ మహాలక్ష్మి ఆలయం సద్గురు వలేస్వా మి ఆశ్రమంలో శుక్రవారం కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు శ్రీ మహిషా సుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తాదులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తాదులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చిట్టాల శ్రీధర్, కార్యదర్శి దేవనూరు, సుందరం, విజయకుమార్, కోశాధికారి కొండారెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



శ్రీమహిషాసుర మర్ధినిగా దర్శనమిస్తున్న అమ్మవారు

## సంస్కృతి సాంప్రదాయాలను మరింతనప్రచారం చేద్దాం - జిల్లా కలెక్టర్ చేతన్




నృత్యం చేస్తున్న దృశ్యం



కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ చేతన్

లేపాక్షి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ప్రాచీన సంస్కృతి సాంప్ర దాయాలను ప్రచారం చేయడ మే టూరిజం శాఖ ప్రధాన లక్ష్యమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. దసరా ఉత్స వాల్లో భాగంగా వీరభద్రస్వామి ఆలయం ఆవరణలో టూరిజం శాఖ అధికారి కిషోర్‌బాబు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ముందుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లాల్లోని ప్రాచీన కట్టడాల్లో లేపాక్షి శిల్ప కళలు పర్యాటకులను ఆకట్టుకుం టున్నాయన్నారు. పర్యాటకులను మరింత పెంచేందుకు ఇకపై ప్రతి పండుగ సందర్భంలోను లేపాక్షిలో సాంస్కృతిక కార్యకమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం హిందూపురం, పెనకొండకు చెందిన కళాకారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా హిందూ పురం పట్టణానికి చెందిన లక్ష్మీప్రసన్న ప్రదర్శించిన సాంప్రదాయ సంగీతం అందరిని ఆందనంలో ముంచెత్తింది. నిమ్మలకుంట వారిచే తోలుబొమ్మలాట ప్రదర్శించారు. ఈ కార్యక్రమం టూరిజం శాఖ అధికారి జయకుమార్‌బాబు, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్యప్రకాష్, లేపాక్షి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణదేవిగా దర్శనమిచ్చిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

పామిడి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరాత్రులు ఉత్స వాలల్లో భాగంగా శుక్ర వారం శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీనారాయణిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పూజలు చేపట్టి, కుంకుమార్చన, అభిషేకాలు చేశారు. శ్రీ నారాయణిదేవిగా దర్శ నమిస్తున్న శ్రీ కన్యకాపరమే శ్వరి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఇదిలా ఉండగా శ్రీ భోగేశ్వ రస్వామి దేవాలయం లో శ్రీప్రసన్న పార్వతీ అమ్మ వారు శ్రీ రాజేశ్వరిదేవి అలంకరణలో, మండల పరిధిలోని గజరాంపల్లిలో వెలసిన సుంకలమ్మ శ్రీ మహిషసురమర్ధనిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



శ్రీనారాయణిదేవిగా దర్శనమిస్తున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

## నారాయణమ్మ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న వైసీపీ నేతలు

శింగనమల, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ పెద్దన్న మాతృ మూర్తి నారాయణమ్మ శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసు కున్న వైసీపీ సమన్వయ కర్త వీరాంజినేయులు నారాయణమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్.వి.నారాయణ, రామకృష్ణరెడ్డి, సాకే లోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న వైసీపీ నేతలు

## శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 9వ రోజు దుర్గాదేవి హోమం



మహిసాసుర మర్ధినిగా దర్శనమిస్తున్న అమ్మవారు



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త

స్థానిక సుభాష్‌రోడ్డులోగల శ్రీకృష్ణదేవరాయ భవన్ ప్రాంతంలో దేవీ నవరాత్రుల మహోత్స వంలో భాగంగా 9వ రోజు మహిసాసుర మర్ధిని అమ్మ వారుగా దర్శనమిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సంది రెడ్డి శ్రీనివాసులు,నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్క ర్‌రెడ్డి సతీసమేతంగా హాజరయ్యి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసా దాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్స వాలను అర్బన్ బ్యాంక్ వారు నిర్వహించడం చాలా శుభ పరిణామం అందులో భాగంగా శుక్రవారం అమ్మవారిని దర్శన భ్యాగం కలిగించినందుకు అనంతపురం అర్బన్ బ్యాంకు పాలక వర్గ సభ్యులకు సిబ్బందికి పేరుపేరునా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు జె.వెంకటాద్రి, గోల్డ్ బాషా, పాలక వర్గ సభ్యులు రొళ్ల భాస్కర్, మాగిశెట్టి, చంద్రశేఖర్, కృష్ణకుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## 12 మద్యం దుఖానాలకు 120 దరఖాస్తులు

### -ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి

కదిరి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

.ప్రైవేట్ మద్యం దుఖానాలకు దరఖాస్తు చేసుకునే గడువు శుక్రవారంతో ముగిసినట్లు కదిరి ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సిఐ వీరారెడ్డి తెలిపిన వివరాల మేరకు కదిరి ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలో పట్టణంలో 6, రూర్ పరిధిలో రెండు, తలుపుల రెండు, నంబుల పూలకుంట-1, గాండ్లపెంట మండలాలకు-1 మద్యం దుకాణాలను కేటాయిస్తూ అధికారులు గెజిట్ విడుదల చేశారన్నారు. మొత్తం 12 దుకాణాలకు 120 దరఖాస్తులు వచ్చినట్లు సిఐ తెలిపారు. ఈ నెల 14వ తేదిన సత్యసాయి జిల్లా కేంద్రంలోని సాయి ఆరామంలో లాటరీ పద్దతిలో జిల్లా కలెక్టర్ చేతన్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలకు డ్రా తీయడం జరుగుతుందన్నారు. డ్రాలో గెలుపొందిన వారు ప్రభుత్వం నిర్ణయించిన లైసెన్స్ ఫీసు ఆరు విడతలుగా చెల్లించే విధంగా ప్రభుత్వం కల్పించిందని, అందులో మొదటి విడత లైసెన్స్ ఫీజు 14నే చెల్లించాలని, ఈ విషయాన్ని అందరూ గమనించాలని ఆయన తెలిపారు.

**తనకల్లు ఎక్సైజ్ స్టేషన్ ఫరిధిలో..** తనతకల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 6 ప్రైవేట్ మద్యం దుఖానాలకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో 135 దరఖాస్తులు వచ్చినట్లు తనకల్లు ఎక్సైజ్ సిఐ మారుతిరావు శుక్రవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. నల్లచెరువు 1, తనకల్లు-2, అమడగూరు-1, ఓడిచెరువు-2 ప్రైవేట్ మద్యం దుఖానాలను విడుదలచేస్తూ గెజిట్ విడుదలచేసిందని, దరఖాస్తు గడువు ముగిసిన రోజుకు 135 దరఖాస్తులు వచ్చాయని సిఐ తెలిపారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతకు దసరా శుభాకాంక్షలు తెలిపిన డీలర్ కె.శ్రీనివాసులు

అనంతపురం రూరల్,

అక్టోబర్ 11 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయితీ పాము రాయి స్టోర్ డీలర్ కె.శ్రీనివాసులు శుక్రవారం రాప్తాడు ఎమ్మె ల్యే పరిటాల సునీతను ఆమె నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛాం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిజశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంతో పా టు పడడం జరుగుతుందని కావున ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పరిటాల కుటుంబ సభ్యులకు ఆ దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు.



పరిటాల సునీతకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న డీలర్ కె.శ్రీనివాసులు.

## మహిషాసుర మర్దిని రూపంలో దర్శనమిచ్చిన చౌడేశ్వరిదేవి

అనంతపురం కల్చరల్,

అక్టోబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం నగరం గుత్తిరోడ్డు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్స వాల సందర్భంగా తొమ్మిదవ రోజు మహిషాసుర మర్ధిని అలంకారంలో చౌడేశ్వరి దేవి అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తాదులు అధిక సంఖ్యలో హాజరైన అమ్మవారిని దర్శించుకుని, ఆలయ అర్చకులు అందించిన తీర్థప్రసాదాలను స్వీకరించారు.



మహిషాసుర మ ర్ధినిగా దర్శన మిస్తున్న చౌడేశ్వరి దేవి

## మహిసాసుర మర్ధిని అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి

శింగనమల, అక్టోబర్ 11 ప్రభాతవార్త

దేవి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని నగరేశ్వరి స్వామి దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు మహిసాసుర మర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, ఆలయం వారు అందించిన తీర్థప్రసాదాలను స్వీకరించారు.



ప్రత్యేక అలంకరణలో వాసవి అమ్మవారు

## నారాయణకు ప్రభుత్వ విద్యను తాకట్టు పెట్టే ప్రయత్నం అప్రజాస్వామికం

### - వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్

అనంతపురం సిటీ, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యను నారాయణకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తుండటం అప్రజాస్వామికమని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్తకార్య దర్శి చంద్రశేఖర్‌యాదవ్ విమర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువు తున్న విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల ద్వారా నీట్ ఐఐటి శిక్షణ ఇవ్వాలని ఇంటర్మీడియెట్‌బోర్డు తీసుకున్న నిర్ణయం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే మౌలిక వసతులను పెంపొందించిన నిష్ణాతులైన అధ్యాపకులతో విద్యార్థులకు శిక్షణను అంది ంచే దిశగా ప్రయత్నించాలన్నారు. తద్వారా ప్రభుత్వ విద్యను ప్రోత్స హించ డమే కాకుండా ప్రభుత్వానికి పేద విద్యార్థులకు మేలు చేకూరే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే నాలుగు జిల్లాల పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద చేప ట్టిన శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ఆపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమర్ధులైన ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న సమర్ధులైన అధికారులను అవమానించడమే అవుతుందని కూట మి నేతలు ఇప్పటికైనా పునఃసమీక్ష చేయాలని ఆయన మడిమాండ్ చేశారు.



చంద్రశేఖర్ యాదవ్